మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 6 ఆగస్టు 2024 | పేజీలు 8



# ఆరోగ్యానికి.. మోక్షమెప్పుడో..!

- మందుబాబులకు అడ్డగా ఆరోగ్య కేంద్రం
- నిలిచిపోయిన 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు
- కెసిఆర్ కిట్ల నుండి రూ కోటి 10 లక్షల నిధులు మంజూరు
- దృష్టి సారించని ఆరోగ్య వైద్యశాఖ అధికారులు
- నేటికీ ఆరు పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా కొనసాగింపు
- ప్రతిరోజు 200 ఓపిల వైద్య సేవలు



**ఐజ మేజర్ న్యూస్:** పేరుకే ఐజ పెద్ద మండలంగా కొనసాగుతుంది ప్రతిరోజు వేలాదిమంది ఐజ పట్టణానికి వివిధ మండలాల ప్రజలు వ్యాపారస్తులు ఆరోగ్య రీత్యా ప్రభుత్వ ప్రైవేటు హాస్పటల్ కు ఐజ మండలం చుట్టూ ఉన్న 50 గ్రామాల ప్రజలు నిత్యం వస్తుంటారు. ప్రధానంగా ఐజ మండలంలో ఆరోగ్య రీత్యా ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు ఎవరికైనా ఎమర్జెన్సీ ప్రమాదం జరిగినప్పుడు ఐజ మండల కేంద్రంలో ఉండాల్సిన ప్రభుత్వ హాస్పిటల్లో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రజల ప్రాణాలతో అటు అధికారులు ఇటు ప్రభుత్వం నియోజకవర్గాన్ని పాలించే ఎమ్మెల్యే ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా విడ్డూరం అని ఐజ పట్టణవాసులు వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి చివరి నియోజకవర్గమైన అలంపూర్ నియోజకవర్గానికి 8 మండలాలు ఉండగా వీటిలో ఐజ పెద్ద మండలం గా చెప్పవచ్చు ప్రతిరోజు నిత్యం వివిధ వ్యాపార ల ద్వారా రద్దీగా ఉంటూ ప్రజలు వారికి కావలసిన సేవలను ప్రభుత్వం నాయకులు ఎవరూ పట్టించుకోకపోవడంతో నేటికీ ఐజ మండల కేంద్రంలోని గత కొన్ని సంవత్సరాలుగా ఐజ ప్రజలతోపాటు 50 గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఆరు పడకల ఆసుపత్రిలోనే నేటికీ వైద్యం చికిత్స చేయించుకుంటున్నారు అంటే ఎవరైనా నమ్మశక్యం లేని విధంగా నాయకులు తమ పదవులను మాత్రమే చూసుకుంటున్నారు తప్ప ప్రజలకు కావలసిన వైద్య సేవలను ఆరుపడకలో ఉన్న వైద్య సేవలను కనీసం 50 పడకల ఆస్పత్రి నిర్మించాలని నాయకుల తపన ఐజ ప్రజలపై ఏమాత్రం లేకపోవడం చాలా సిగ్గుచేటని ఐజ ప్రజలు నాయకులపై మండిపడుతున్నారు. 1999లో అప్పటి ఎమ్మెల్యే భరత సింహారెడ్డి ఆరు పడకల ఆసుపత్రిని ఐజ పట్టణ ప్రజలకు వైద్య సేవల కొరకు హాస్పిటల్ ను ప్రారంభోత్సవం చేశారు. అప్పటి జనాభా ప్రకారం ప్రజలకు కావలసిన వైద్య సేవలను ఆరు పడకల ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు వైద్యాన్ని అందించే విధంగా అప్పటి అధికారులు ఏర్పాటు చేశారు. కానీ ప్రజలు జనాభా పెరుగుతున్నకొద్దీ ఆరు పడకల ఆసుపత్రిని 50 పడకలు లేదా వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఏ ఒక్క పాలించే ఎమ్మెల్యేకు ఆయా ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం గోరమని ఎమ్మెల్యేలకు ప్రభుత్వాలకు కనీసం సిగ్గుచేటని ప్రజలు బహిర్గతంగా చెప్పుకొస్తున్నారు.

మిగతా 2లో

***రూ. 30 లక్షలు కేటాయిస్తే భవనం పనులు పూర్తి...***



నిలిచిపోయిన 30 పడకల ఆసుపత్రి భవనానికి నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో భవనం పనులు పూర్తి చేసినచో ఐజ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తాం. ప్రస్తుతం నిర్మించిన 30 పడకల భవనముకు తలుపులు కాంపౌండ్ గేట్లు లేకపోవడం ఉన్నది ఈ విషయమై జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారులకు దృష్టికి తీసుకు వెళ్ళాము.

***- ఇన్చార్జి డాక్టర్ సాయికుమార్***

## ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల స్థాయిలో నూతన ఆవిష్కరణలను వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున పరేడు గ్రౌండ్‌లో ఎంపిక అయిన ఆవిష్కరణకు ఒక ప్రత్యేక స్టాల్ కేటాయించి అందులో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం ప్రజావాణి అయిన ఆ అంతరం జిల్లా అధికారులకు సూచిస్తూ మనం చేసే రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగించే ఏదైనా సమస్యను తక్కువ ఖర్చుతో కానీ కొత్త విధానంతో కానీ ఒక పరికరంతో లేదా ఒక ఆలోచనతో సులువుగా పరిష్కరించడాన్నె ఆవిష్కరణ అంటారని తెలిపారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలను గుర్తించి ఆవిష్కర్తలకు ప్రభుత్వం ద్వారా మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి వారికి ఆర్థిక లబ్ధి చేకూర్చేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ అనే కార్యక్రమం ద్వారా నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ రంగంలో లేదా మరే ఇతర రంగంలో అయిన సమస్యను సులువుగా పరిష్కరించేందుకు విద్యార్థులు, యువకులు కొత్త విధానాలను అవలంభిస్తుంటారు అలాంటి వారిని గుర్తించి ఇంటింటా ఇన్నోవేటర్ వాట్సాప్ ద్వారా నమోదు చేయించాలని సూచించారు. నమోదు చేయడానికి వాట్సాప్ నెంబర్ 9100678543 లో ఆవిష్కర్త పేరు, చిరునామా, ఫోన్ నెంబర్, ఆవిష్కరించిన అంశము క్లుప్తంగా రాసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోడానికి ఆగష్టు 10 చివరి తేదీగా పేర్కొన్నారు.

## కేఎల్ఐ నీటితో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కెఎల్ఐ నీటితో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలోని కె ఎల్ ఐ కాలువ లో గలగల పారుతున్న కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేసి స్వాగతం పలికారు, ఈ ప్రాంత రైతంగం పాడి పంటలతో తులతూగాలని కృష్ణమ్మకు మొక్కుతూ కొబ్బరికాయ కొట్టి పూలు జల్లారు, అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ జీడిపల్లి నుండి ప్రారంభమై జంగారెడ్డిపల్లి మీదుగా నాగిల్ల వరకు కె ఎల్ ఐ కాలువ నీరు అందిస్తామన్నారు, 8 సంవత్సరాలలో 34 ఎకరాలకు ఈ ప్రాంత రైతంగానికి సాగునీరు అందుతుందని, మరో 35 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డి82 కాల్వ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు నిరంతరం కృషి చేస్తున్నారని సెప్టెంబర్ నాటికి నాగిల్ల వరకు పనులు పూర్తి చేసి రైతం గానికి సాగునీరు అందిస్తామన్నారు, రైతులకు పెండింగ్ లో ఉన్న 40 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రాంతవాసి కావడంతో ప్రాజెక్టు పనులు పూర్తి కావడం జరుగుతుందన్నారు, ఈ ప్రాంత రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తామన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మడమ తిప్పదని ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం గా మరోసారి నిలబెట్టుకున్నన్నారు,ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, ఆర్డిఓ శ్రీను నాయక్, తహసిల్దార్ ఇబ్రహీం, నాయకులు ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాస్, రవీందర్, బాలు నాయక్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, జిల్లెల్ల రాములు, రామ్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, హనుమ నాయక్, చంద్రకాంత్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి, సంతు యాదవ్, జమ్ముల శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, పడకంటి వెంకటేష్, పులిజాల చంద్రకాంత్, రమకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటాలి

### - రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** పచ్చదనం,వాతావరణ సమతుల్యానికై మొక్కలనునాటాలని, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామ చంద్రన్ పిలుపునిచ్చారు. "స్వచ్ఛదనం -పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి హన్వాడ, మహబూబ్ నగర్ రూరల్ మండలం కోట కద్ర గ్రామం లో పాల్గొన్నారు హన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో,మహబూబ్ నగర్ మండలం కోట కద్ర గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి 9 వరకు స్వచ్ఛ దనం,పచ్చదనం కార్యక్రమాలు గ్రామాలు,పట్టణాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావని, పచ్చదనం లేకుంటే వర్షాలు రావని, వాతావరణ సమతుల్యత ఉండదని కలెక్టర్ అన్నారు. అందువల్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛదనం,- పచ్చదనం" 5 రోజుల కార్యక్రమాలలో పరిసరాలలో ఉండే పిచ్చి మొక్కలను తొలగించడం, పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు . పచ్చదనాన్ని పెంపొందించుకొనేందుకు వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు, వాతావరణ సమస్యల కోసం మొక్కలను నాటి సంరక్షించాలని ,ప్రతి ఇంట్లో పంపిణీ చేసిన మొక్కలు నాటాలని అన్నారు. వీధి కుక్కల బెడదను తగ్గించేందుకుగాను స్టెరిలైజేషన్ నిర్వహించ నున్నట్లు తెలిపారు.ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా రూపొందించాలని,ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని,ప్లాస్టిక్ కవర్ లు వాడకుండా క్లాత్ ఇతర సంచులు వాడాలని అన్నారు.పరిశుభ్రంగా,పచ్చదనం తో గ్రామాలు ఉంటే రోగాలు రావని అన్నారు. హన్వాడ, కోట కద్ర గ్రామాల్లో సెగ్రిగేషన్ షెడ్ లను పరిశీలించి తడియ,పొడి చెత్త వేరు చేసి కంపోస్టు తయారీ గురించి తెలుసుకుని సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.అర్.డి. ఓ నర్సింహులు,మండల ,గ్రామ అధికారులు,ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
6 ఆగస్టు 2024

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. రాజాపూర్ మండలం కల్లేపల్లి నుండి (గోరిగడ్డతాండా) మన్నెగూడ వరకు రూ3 కోట్ల 20 లక్షలతో నూతనంగా వేస్తున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించండి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్నా సమస్యలను సిపిఎమ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు వీపనగండ్ల లో సర్వే చేయడం జరిగింది. గుర్తించిన సమస్యలను సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఇంచార్జి కార్యదర్శి విక్రమ్ యాదవ్ కు విన్నవించడం జరిగింది. రాత్రి సమయంలో ఆయా వార్డుల్లో విధిస్తంభాలకు లైట్లు లేక ప్రజలు నిత్యం ఇబ్బంది పడుతున్నారని తగుచర్యలు చెప్పట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఈశ్వర్. ఆశన్న. రామకృష్ణ. రాముడు. వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోనెల రమేష్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** గత వారం రోజుల క్రితం రాజపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్ తండ్రి మాజీ ఉపసర్పంచ్ గోనెల లింగయ్య మృతి చెందడంతో సోమవారం గోనెల రమేష్ ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. సమయం లేనందున అంత్యక్రియలకు.. దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొనలేకపోయానని, గత కొన్ని సంవత్సరాల క్రితం రాజాపూర్ గ్రామ ఉప సర్పంచ్ గా కొనసాగి గ్రామ అభివృద్ధికి సహకరించిన లింగయ్య సేవలు మరువలేనివని అన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెంట రాజపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రకృతి పరిరక్షణ అందరి బాధ్యత : శిక్షణ కలెక్టర్



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శిక్షణ కలెక్టర్ గారిమ నరుల మొక్కలు నాటి స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆనంతరం శిక్షణ కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ఏపీవో చంద్రశేఖర్, ఏఎస్ఐ కథలప్ప, బస్వరాజ్, పంచాయతీ కార్యదర్శి నర్సిములు,కృష్ణ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టుకుని డ్రైవర్ యజమాని పై కేసు నమోదు

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మహబూబ్నగర్ వెళ్ళే రోడ్డులో కారుకొండ గేటు దగ్గర అనుమతి లేకుండా వస్తున్న ఇసుక టిప్పర్ నవాబ్ పేట పోలీసు కానిస్టేబుల్ నాన్య నాయక్ ,శెట్టి నాయక్ లు పట్టుకుని పోలీసు స్టేషన్ లో అప్పజెప్పారు.వివరాలు ఇలా ఉన్నాయి జడ్చర్ల మండలం పరిధిలోని ఉదండాపూర్ గ్రామానికి చెందిన టిప్పర్ యజమాని మహ్మద్ జహంగీర్ ఉదండాపూర్ రిజర్వాయర్ లో మట్టిని ఫిల్టర్ ఇసుకగా తయారు చేసి అడ్డదారిగా అదికంగా డబ్బు సంపాదించడం కోసం ఈవిధంగా అక్రమానికి పాల్పడుతున్నారు అని సమాచారం తెలుసుకున్న పోలీసులు టిప్పర్ యజమాని మహ్మద్ జహంగీర్ పై టిప్పర్ డ్రైవర్ బొజ్జ మల్లయ్యపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రమ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మట్టిని ఫిల్టర్ ఇసుకగా తయారు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి డ్రైవర్ యజమానులు పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరోగ్యానికి.. మోక్షమెప్పుడో..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతం 30 పడకల ఆసుపత్రిని 2021లో అప్పటి ఎమ్మెల్యే అబ్రహం రూ కోటి పది లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగింది. 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మించి పూర్తిస్థాయిలో పనులు జరగకపోవడంతో తూతూ మంత్రంగా జరిగిన భవనం పనులలో రాత్రి సమయంలో మద్యం బాబులు, వ్యభిచారాలు అనేక సంఘటనలు జరుగుతూ వారికే ఈ భవనం అడ్డగా నిలిచిపోయిందని చెప్పవచ్చు. ఒకవైపు 30 పడకల నిర్మించిన భవనంలో ఎన్ని సంఘటనలు జరుగుతూ ఉన్న వాటిపై వైద్య అధికారులు కానీ సంబంధిత శాఖ అధికారులు కానీ ఏ ఒక్కరు వాటిని అరికట్టే అధికారి కరువయ్యారని వైద్య సేవల కొరకు వచ్చే ప్రజలు వైద్య అధికారులపై మండిపడుతున్నారు. 30 పడకల ఆసుపత్రిలో నిర్మించిన భవనంలో జరగరాని సంఘటనలు జరుగుతున్నాయని సంబంధిత వైద్యశాఖ అధికారులకు తెలిసిన వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో భవనం లోపల మందు సీసలతో దర్శనమిస్తున్నాయి.

***ఆరు పడకల ఆసుపత్రికి ఒకే డాక్టర్....*** ఐజ మండల కేంద్రంలోని ఉన్న ఆరుపడకల ఆసుపత్రికి ప్రతిరోజు ఒకే ఒక డాక్టర్ తమ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలను కొనసాగిస్తున్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఆరుపడగలరు అంకితమైన ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి ఏమాత్రం నేటికీ పెరగకపోవడంతో వైద్య సేవలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కానీ మరోపక్క 6 పడకల ఆసుపత్రికి ఐజ మండల కేంద్రంతో పాటు వివిధ 50 గ్రామాల ప్రజలు వైద్య సేవల కొరకు ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారని ప్రతిరోజు 200 ఓ పిల్ల సేవలను ప్రజలకు వైద్యం చూడడం జరుగుతుందని వైద్య అధికారులు చెప్పుకొస్తున్నారు. అలాగే ప్రతిరోజు మహిళ గర్భిణీలకు మామూలు కానుపులు కింద నెలకు 90 మంది స్త్రీలకు మామూలు కానుపులు చేయడం జరుగుతుందని వైద్యాధికారులు చెప్పడం గమనర్హం.

***ఐజప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నాయకులు.....*** అలంపూర్ నియోజకవర్గంలోని 8 మండలాలలో వైద్య సేవలు తూతూ మంత్రంగా ప్రజలకు వైద్యాధికారులు అందిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ మండలంలో 33 గ్రామాలకు సంబంధించిన ప్రజలు తమ ఆరోగ్యాల నిత్యం ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రికి తరలివస్తుంటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జనాభాగుతగ్గ వైద్య అధికారులు వైద్య పరికరాలు ఏమాత్రం లేకపోవడంతో ప్రైవేట్ హాస్పటల్ తరలివెళ్లి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడంతో ఏదైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలు అత్యవసర పరిస్థితులలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలుకు వెళ్లి తమ ప్రాణాలను కాపాడుకోవాల్సి వస్తుంది. కానీ అత్యవసర సమయంలో ఐజ నుండి కర్నూలుకు వెళ్లాలంటే చాలా సమయంతో కూడుకున్న పని ఉన్నందున ఒక్కొక్కసారి ప్రజలు తమ ప్రాణాలను పోగొట్టుకోవాల్సి వస్తుంది. అనేకమార్లు ఐజ ప్రజలు జిల్లా వైద్య అధికారులకు విన్నవించుకున్న ఏ ఒక్కరు ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆలోచన జిల్లా అధికారులకు వైద్య అధికారులకు రాకపోవడం చాలా విడ్డూరమని ఐజ ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. ఏదేమైనా అధికారులు ఇకనైనా ఐజ ప్రజలకు కావలసిన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

***మద్యం బాబులకు అడ్డగా నూతన ఆరోగ్య కేంద్ర భవనం....*** ఐజ మండల కేంద్రంలో నిర్మిస్తున్న 30 పడకల నూతన ఆరోగ్య కేంద్ర భవనం ప్రతిరోజు రాత్రి అయ్యిందంటే మద్యం బాబులకు అడ్డగా నిలుస్తుంది. ఆరు పడకల ఆస్పత్రి భవనం పక్కనే కూతవేటు దూరంలో నిర్మించిన 30 పడకల నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంలో మద్యం బాబులకు వ్యభిచారాలకు నిలయమైన ఈ భవనంలో ప్రతిరోజు కొనసాగిస్తున్న సంబంధిత అధికారులకు తెలిసిన వాటిపై ఎలాంటి చర్యలు లేక కోటి పది లక్షలతో నిర్మించిన భవనం మద్యం బాబులకు నిలయంగా మారిందని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ వైద్య జిల్లా అధికారులు 30 పడకల ఆసుపత్రి భవనం పై ప్రత్యేక శ్రద్ధ చూయించి నిలిచిపోయిన భవనం పనులను పూర్తి చేయించి వాటికి ప్రత్యేక నిధులను కేటాయించాలని ప్రజలు మరియు గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఆరు పడకల స్థాయి ఆసుపత్రి నుంచి 30 పడకల ఆసుపత్రి స్థాయి పెరుగుతే అటు వైద్యాధికారుల పోస్టు ఇటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి అని ఐజ పట్టణవాసులు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

***భవనం పనులు పూర్తి చేయాలి...***



2021 సంవత్సరంలో 30 పడకల ఆసుపత్రికి కోటి పది లక్షల రూపాయలను నిధులను మంజూరు చేశారు ఆ నిధులతో పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో జరగకుండా సంబంధిత కాంట్రాక్టర్ వదిలేశారు. వచ్చిన నిధులలో 30 లక్షలు వేరే పనులకు ఉపయోగించడంతో భవనం పనులు పూర్తికాలేదు వెంటనే నిధులు మంజూరు చేసి భవనం పనులు పూర్తి చేయాలి.

***– అంజి బాబు***

***పనులు పూర్తి చేసి వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి...***



ఐజ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రి భవనం నిర్మించి పూర్తిస్థాయిలో భవనం పనులు జరగకపోవడం ప్రజలకు ఇప్పటికీ ఆరుపడకల ఆసుపత్రిలో వైద్య సేవలు కొనసాగడం చాలా బాధాకరం వెంటనే జిల్లా కలెక్టర్ వైద్యాధికారులు నిలిచిపోయిన 30 పడకల అసంపూర్తి భవనం పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులకు పాలించే ఎమ్మెల్యేకు ఎంతైనా ఉంది. వెంటనే భవనం పనులు పూర్తిచేసి ఐజ ప్రజలకు సేవలు అందించే విధంగా కృషి చేయాలి.

***– స్వామి దాస్***

# దొంగతనం నెపంతో దళిత మహిళ పై పోలీసుల థర్డ్ డిగ్రీ

### - సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరింపచాలి - ఐద్వా, కెవిపిస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మి, రాధాకృష్ణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బంగారం దొంగతనం చేసిందని నెపంతో దళిత మహిళా సునీత పై షాద్ నగర్ రాంరెడ్డి మరో నలుగురు పోలీసులు రాత్రి సమయంలో పోలీస్ స్టేషన్కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి నానారకాల చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను తక్షణమే డిస్మిస్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కెవిపిఎస్, ఐద్వా ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిఐ రామ్ రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేయాలని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు అత్యాధునిక వైద్యం అందించాలని, ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ , ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, కేవీపీడీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, రాజేష్, శరత్, బీసన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరెడ్డి , ఎస్ డబ్ల్యూఎఫ్ నాయకులు కృష్ణ, ఐద్వా జిల్లా నాయకులు కవిత, రేణు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్‌ను సన్మానించిన దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం సభ్యులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** గద్వాల సబ్ రిజిస్టర్‌గా పనిచేసి బదిలీపై వనపర్తి సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ రెడ్డి ని వనపర్తి దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహంగీర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్న ముఖ్య సమస్యలపై వినతి పత్రం అందజేశారు. చాలా రోజులుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఫ్రాంక్లిన్ సర్వీసులు లేక ప్రజలు పడుతున్న కష్టాలను , ఈ సమస్యను సబ్ రిజిస్టర్ దృష్టికి వనపర్తి దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం సభ్యులు తీసుకెళ్లారు. స్పందించిన సబ్ రిజిస్టర్ వెంటనే ఫ్రాంక్లిన్ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే వచ్చి పోయే ప్రజలకు మంచినీటి సౌకర్యం , కూర్చోవడానికి కుర్చీలు, బల్లాలు లేవని, దూర ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ల కొరకు వచ్చే ప్రజలకు మూత్రశాలలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని వివరించారు. సబ్ రిజిస్టర్ వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జహంగీర్ , నాయకులు బండారు కుమారస్వామి , చిలుక రవి, ఆదిల్, సంద రమేష్, ఉందే కోటి శ్రీకాంత్, పి ఎల్ శివ , జయరాం, శ్రీనివాసమూర్తి, పూజారి వెంకటస్వామి, ఆంజనేయులు గౌడ్, కృష్ణ గౌడ్, మహేందర్ గౌడ్, సందీప్, నవీన్, రంగం శేఖర్ ,సందీప్, నవీన్ , మణివర్ధన్ , మన్నెంకొండ , దేశీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో గురుకుల ఉపాధ్యాయులు , అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులపై కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతిపత్రం అందజేసి తెలిపారు. అర్ధరాత్రి 11 గంటలకు చిట్యాల బీసీ గురుకుల విద్యార్థులు దాబాలలో మత్తు పదార్థాలు సేవిస్తూ కనిపించడం జరిగిందని, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేసి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ప్రిన్సిపల్ పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై విద్యార్థులచే ర్యాలీ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీబాయి ఎస్ఐ హరిప్రసాద్ ఎంపీడీవో శంకర్ నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ పరిశుభ్రత వలన ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందని పరిసరాలు పరిశుభ్రత పచ్చదనం మానవాళి ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని తెలిపారు ప్రతి విద్యార్థి తన కుటుంబ సభ్యులతో ఒక వ్యక్తికి ఒక మొక్క నాటి వాటిని సంరక్షించే విధంగా కృషి చేయాలని తెలిపారు పారిశుద్ధ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు ఇంటిచుట్టూ ముట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈగలు దోమలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిలువ నీరు లేకుండా చూసుకోవాలని వివరించారు. హెచ్ఎం రమాకాంత్ వైద్య సిబ్బంది గ్రామ కార్యదర్శి బాలరాజు ఏపీఎం నరేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీ ఆశచూపికోట్ల రూపాయలు స్వాహా : బాధితులు ఎస్పీకి ఫిర్యాదు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన చోట మియా అలియాస్ జహిర్అదే గ్రామానికి చెందిన దాదాపు 200 మంది దగ్గర కోట్ల రూపాయలు వసూలు చేసుకున్నాడు డబ్బులు ఇచ్చిన వారు తిరిగి డబ్బులు చెల్లించాలని కోరగా చేతులెత్తేశాడని అందరు కలిసి రెండు నెలల క్రితం ఒక మధ్యవర్తి దగ్గర వారి బాధలు చెప్పుకున్నారు మధ్యవర్తి చోటేమియాను పిలిపించి మాట్లాడుతానని మాట్లాడాడు రెండు నెలలో తిరిగి ఇస్తానని నమ్మబలికించాడు తిరిగి సోమవారం మధ్యవర్తి దగ్గరికి వెళ్లగా అతనిని ఎవరో కిడ్నాప్ చేశారంటూ మధ్యవర్తి తెలుపడంతో అవాక్కయ్యారు చేసేది ఏమి లేక జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్ళి ఎస్పీ దగ్గరబాదితులు గోడు వెళ్ళబోసుకోన్నారు తమను ఎలాగైనా రక్షించాలని చోటెమియా నుండి డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ పిర్యాదు చేశారు.

## వాయినాడు వరద బాధితులను ఆదుకుందాం

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాణహాని ఆర్థికంగా నష్టపోయిన వరద బాధితులకు ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు సోమవారం పిలుపునిచ్చారు తెలకపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల బృందం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వాయినాడు జిల్లాలో కొండ గుట్టలు విరిగిపడి వరదలతో అతలాకుతమైన ప్రాణాలు కోల్పోయి ఆర్థికంగా చిన్న భిన్నమైన ప్రజానీకానికి మానవత్వంతో తమ వంతు ఆర్థికసహాయం చేసి ఆదుకోవాలన్నారు మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ సీనియర్ నాయకులు విజయ్ గౌడు మండల సభ్యులు రామకృష్ణ కాశన్న హమాలీలు తదితరులు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి - ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### - అదనపు కలెక్టర్ కె సీతారామారావు





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ కె సీతారామా రావు పిలుపు నిచ్చారు. ఆగష్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా కాపాడుకొవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని గుడిపల్లి, నాగర్‌కర్నూల్ పట్టణంతోపాటు బిజినపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కే సీతారామారావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని షెడ్యూల్ వారీగా రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టి 5 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. ప్రజలు సైతం తమ ఇళ్ళలో, పరిసరాల్లో పరిశుభ్రం చేసుకొని స్థలం ఉన్న ప్రతిచోటా మొక్కలు నాటాలని తద్వారా జిల్లాలో అటవీ శాతాన్ని పెంచాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో గుడ్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలుతీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మోజెర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో నేషనల్ జావలిన్ డే సందర్భంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జూలై 29వ తేదీన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని వివిధ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమ , ద్వితీయ స్థానాలను సాధించారు. అండర్ 20 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగులో ధనరాజ్ ప్రథమ స్థానం, బాలికల విభాగంలో 400 మీటర్ పరుగులో భారతి ప్రథమ స్థానం, పురుషుల విభాగంలో 100 మీటర్ పరుగులో ఎం.ఏ పర్వేజ్ ప్రథమ స్థానం, మహిళల విభాగంలో 100 మీటర్ , 400 మీటర్ పరుగులో ఎస్ సంతోష ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలు ఈనెల 7వ తేదీన హైదరాబాదులోని సరూర్‌నగర్ స్టేడియంలో జరగబోయే జావలిన్ డే పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని, రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో కళాశాలకు ,వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ రాజశేఖర్, ఓఎయం డాక్టర్ షహనాజ్, ఫిజికల్ డైరెక్టర్ మహేష్ లు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టంలో సవరణలు సరికాదు

### - బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఆందోళనలు - మిల్లీమహాజ్ మహబూబ్నగర్ కన్వీనర్ తఖి హుస్సేన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వక్స్ చట్టంలో సవరణలు చేయాలనుకోవడం సరికాదని మిల్లీమహాజ్ మహబూబ్ నగర్ కన్వీనర్ తఖీ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వక్స్ బోర్డు చట్టంలో అధికారాలను హరిస్తూ, వక్స్ ఆస్తులపై నియంత్రణ సాదించాలనే ఆర్ఎస్ఎస్ ఎజెండా ప్రకారం నడుచుకుంటున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష సెక్యూలర్ పార్టీలు, ఇండియా కూటమి ఈ బిల్లుకు వ్యతిరేకించాలని కోరారు. బిల్లుకు వ్యతిరేకంగా ఎన్డీఏ మిత్రపక్షాలు టీడీపీ, జనతాదళ్ ఓటు వేయాలని కోరారు. మిల్లిమహాజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ముస్లిం సామాజిక, మత సంస్థలు, ప్రజా సంఘాలతో త్వరలో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరుతూ ఆయా పార్టీలకు లేఖలు రాస్తామన్నారు. బిల్లును వెనక్కి తీసుకోకపోతే అందోళనలు కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. సమావేశంలో మిల్లీమహాజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్ పాష, కోకన్వీనర్లు మిర్జా ఖుద్దూస్ బేగ్ పాల్గొన్నారు.

## కేరళలో తెలుగు రాష్ట్రాల సన్నిధానం ఏర్పాటు చేయాలి

### - అయ్యప్ప దీక్ష జిల్లా ప్రచార సమితి అధ్యక్షులు కాకర్ల భీమయ్య



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రంలోని అయ్యప్ప సన్నిధానంలో తెలుగు రాష్ట్రాల అయ్యప్ప భక్తులకు ప్రత్యేక సన్నిధానం ఏర్పాటు చేయాలని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య కోరారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సంస్థ జాతీయ సమావేశం హైదరాబాద్ లోని ఋగ్వేద అకాడమీ ఓమిని ఆసుపత్రి దగ్గర పాత ఫ్రూట్ మార్కెట్ సమీపంలో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాలమూరు ఉమ్మడి జిల్లా అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా కేరళలోని అయ్యప్ప సమీపంలో అయ్యప్ప భక్తులకు పూర్తి సహకారాలు అందించడం లేదని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి కేరళ ప్రభుత్వంతో మాట్లాడి తెలుగు రాష్ట్రాల అయ్యప్ప భక్తులకు ప్రత్యేక సన్నిధానాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత సంవత్సరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రస్తుతం అయ్యప్ప దీక్ష రోజులు దగ్గర వస్తున్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని వెంటనే కేరళ ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే జనవరిలో ప్రత్యేక సన్నిధానాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, జిల్లా, మండల, అధ్యక్షులు, నారాయణపేట జిల్లా అయ్యప్ప గురు స్వాములు అనిల్, శివరాం, పిఎన్ బాబు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగూడెం తండాను సందర్శించిన ఆర్‌డిఓ పద్మావతి



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పెద్దగూడెం తండాను ఆర్‌డిఓ పద్మావతి సందర్శించారు. గ్రామంలో మొక్కలు నాటి, గ్రామంలో ఉన్నటువంటి ముళ్ళ పొదలు కూడా తొలగించాలని, గ్రామంలో ప్రతి ఒక్కరు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, ఎంపీఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజవంతం



**పాలమూరు మేజర్ :** జిల్లా కేంద్రం లోని శెట్టి కాం ప్లెక్స్ లోని స్వరూపు క్లినిక్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం విజవంతం అయిందని డాక్టర్ స్వరూప్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. హైదరాబాద్ మలక్పేట కు చెందిన యశోద హాస్పిటల్ వైద్య బృందం సహకారం తో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని 90 మంది రోగులకు పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. గుండె బాధిత పేషెంట్స్లులకు ఈసిజి, 2 డీ ఈకో, అరిస్టో, మధుమేహం పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో యశోద ఆసుపత్రి వైద్యులు,స్వరూపు క్లీనిక్ సిబ్బంది, నిర్వాహకులు సందీప్, విజయ వర్ధన్ రాజు, రామాంజనేయులు గౌడ్, రాజేందర్ పాల్గొన్నారని తెలిపారు.

## జాతీయస్థాయి కరాటేలో మిలీనియం విద్యార్థి ప్రతిభ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మిలీనియం స్కూల్ కు చెందిన ధరణికోట జగదీష్ 9వ తరగతి విద్యార్థి కరీంనగర్ లో జరిగిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో ప్రథమంలో నిలిచి స్పేరింగ్ విభాగంలో బంగారు పతకం సాధించారు, సోమవారం మిలీనయం స్కూల్ డైరెక్టర్ కరుణాకర్, ప్రిన్సిపల్ రేణుదేర్, అకడామిక్ అడ్వైజర్ దీపిక, ఉపాధ్యాయులు, జగదీష్ ను అభినందించారు, ఉన్నత స్థాయికి చేరుకుని మరెన్నో పథకాలు సాధించాలని సూచించారు.

## మాజీ చైర్మన్‌ను పరామర్శించిన చల్లా



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం విషయం తెలుసుకున్న సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలం నివాసానికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు, ధైర్యంగా ఉండాలని సూచించారు, ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, ముజీబ్, ఖదీర్, అనిల్ ఉన్నారు.

## వరద బాధితులకు అండగా నిలుద్దాం : సిపిఎమ్ మండల కార్యదర్శి బాలిరెడ్డి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్ర ప్రజలు వరదల మూలంగా సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్నారని మానవత హృదయంతో ప్రతి ఒక్కరం ఆర్థిక చేయూతనిచ్చి ఆదుకొనేందుకు ముందుకు రావాలని సిపిఎమ్ మండల కార్యదర్శి బాలిరెడ్డి అన్నారు.ఆ పార్టీ ఆధ్వర్యంలో వీపనగండ్ల లో ప్రజల నుండి సోమవారం విరాళాలు సేకరించారు. మొత్తం రూపాయలు: 3600 సేకరించమని మొత్తాన్ని కేరళ వరద బాధితులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు. ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాలు ఈ నెల 9 వరకు పక్కాగా చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి






**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 5 నుండి చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 9 వరకు మహిళా స్వయం సహాయక సంఘాలు,యువత,గ్రామ పెద్దలను,ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో పక్కాగా చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణం లో స్టేడియం గ్రౌండ్ నుండి స్వచ్ఛ దనం - పచ్చ దనం ర్యాలీని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఎస్.పి.డి.జానకి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి ప్రారంభించి ర్యాలీ లో పాల్గొన్నారు. స్టేడియం గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా గుండా స్టేడియం గ్రౌండ్ వద్దకు చేరుకుంది.ప్రభుత్వ బాలికల జూనియర్ కాళాశాల ఆవరణ లో జిల్లా కలెక్టర్,ఎస్.పి.,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మొక్కలను నాటి నీరు పోశారు. అనంతరం జరిగిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 5 నుండి 9 వరకు రోజూ వారీ షెడ్యూల్ ప్రకారం ప్రణాళిక ననుసరించి పనులు చేపట్టాలని అన్నారు . ఆంగన్ వాడి లలో పిల్లలకు స్నానం చేయడం, గోర్లు కత్తిరించడం,చేతులు శుభ్రం చేసుకోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రత నేర్పించాలని,వ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత ముఖం అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ , మెప్మా స్వయం సహాయక మహిళా సంఘ సభ్యులు, ఆంగన్ వాడి,ఆశా,మున్సిపల్ సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ మలలా ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏఓకు వినతి పత్రం



**నారాయణపేట మేజర్‌న్యూస్:** జాతీయ మాలల ఐక్యవేదిక నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ ఏవోకు సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గ్యాంగ్ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిరాసన కార్యక్రమాలు చేయడం జరిగింది సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానము వర్గీకరణ చెల్లదని ఒకసారి తీర్పు స్పష్టంగా చెప్పడం జరిగింది అగ్ర రాజకీయాల ఒత్తిడి వల్ల మళ్ళీ సుప్రీంకోర్టు వర్గీకరణకు తీర్పు ఇవ్వడం జరిగింది ఇది రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు పార్లమెంటులో బిల్లు పెట్టి సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వాలి. అలా పెట్టకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడం సరైనది కాదన్నారు తెలంగాణ రాష్ట్రంలోని మాల సంఘాలు ఏకమై రాబోయే రోజుల్లో ఈ అగ్ర రాజకీయ పార్టీలకు మతతత్వ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోటకొండ రాములు జిల్లా కార్యదర్శి గత ప రాములు జిల్లా కోశాధికారి ఎంబి హనుమంతు నారాయణ పాల్గొన్నారు.

## శ్రీ గెల్వలాంబ మాత ఆలయ హుండీ లెక్కింపు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ గెలవలాంబ మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపును నిర్వహించారు. దీంతోపాటు టికెట్లు కొబ్బరికాయలు లడ్డు వేలాన్ని వేశారు. హుండీ లెక్కింపులో అమ్మవారికి 90,600 రూపాయల ఆదాయం రావడం జరిగింది. టికెట్ల వేలం ద్వారా ఒక లక్ష 25 వేలు కొబ్బరికాయల వేలం ద్వారా 56000 లడ్డు వేలం ద్వారా ఎనిమిది వేల రూపాయల ఆదాయం లభించింది. అనంతరం అమ్మవారి ఉత్సవాల గురించి సమీక్షించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈనెల 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరుపబడును. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు చైర్మన్ అందుగుల వెంకటస్వామి మాజీ చైర్మన్లు జువ్వ కృష్ణ య్య నరేందర్ గౌడ్ శేఖర్ గౌడ్ గణేష్ రావు మేడిశెట్టి సురేష్ రమేష్ గౌడ్ జనార్ధన్ బాలసామి గౌడు ఎల్లా గౌడ్ హరినాథ్ శేఖర్ ముది రాజ్ చక్రవర్తి గెలవయ్య గౌడ్ సుమన్ దేవేందర్ నారాయణ రమేష్ కృష్ణ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి ఐదు లక్షల విరాళం అందజేత





**మఖ్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని యాదవనగర్ లో కొలువైన వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం పట్టణానికి చెందిన కృష్ణాజిరావు కుమారుడు డాక్టర్ రామ్ మాధవ్ దంపతులు ఐదు లక్షల రూపాయల విరాళం అందజేశారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో ఐదు లక్షల నగదును కమిటీ సభ్యుల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేయడంతోపాటు శాలువా కప్పి సత్కరించారు. ఆలయ పునర్నిర్మాణంలో ప్రజలు తమ వంతుగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కావలి ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ కట్ట సురేష్, కర్ని గోపి, తిరుపతి నర్సిములు, బుజ్జప్ప, జయకృష్ణ, సుధాకర్ రెడ్డి, వాసవి రాము, ప్రభాత్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ : లక్ష్యం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు, అంతకుముందు లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అప్పుల్లో ఉన్న పేద ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, ఆర్డిఓ శ్రీను నాయక్, తహసిల్దార్ ఇబ్రహీం, పుర చైర్మన్ ఎడ్మ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, నాయకులు ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాస్, రవీందర్, బాలు నాయక్, సైదుల్ గౌడ్, భోజిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జిల్లెల్ల రాములు, ఆశాదీప్ రెడ్డి, రామ్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, హనుమ నాయక్, చంద్రకాంత్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి, సంతు యాదవ్, జమ్ముల శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, పడకంటి వెంకటేష్, పులిజాల చంద్రకాంత్, రమకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు రిమాండ్ విధించిన జడ్జి



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఆలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 16 మంది వ్యక్తులలో 12 మందిని కోర్టులో హాజరు పరచగా అల్లంపూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవిత ఒక్కొక్కరికి 8 రోజులు జైలు శిక్ష 2000 రూపాయల చొప్పున మిగతా నలుగురిలో ఒక్కొక్కరికి 2000 జరిమానా విధించినట్లు అల్లంపూర్ ఎస్సై నాగరాజు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 12 మంది వ్యక్తులను సోమవారం రోజు రిమాండ్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపినచో అట్టి వారిపై కఠిన చర్యలు ఉంటాయని మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు. మద్యం సేవించకుండా తమ ఆరోగ్యాలను కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్కరు మద్యం బానిస కాకూడదని తెలిపారు. మద్యం సేవించే ముందు తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని మద్యం కు అలవాటు పడవద్దు అని ప్రజలకు ఎస్ఐ సూచించారు.

## సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ



**మాగనూర్ మేజర్‌న్యూస్:** పార్టీ పిలుపు మెరకు మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి. ఆంజనేయులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడిన ఘటనలో గ్రామ గ్రామాలే కనుమరుగయి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు..పార్టీ పిలుపు మెరకు విరాళాలు సేకరించి రూ 7,563 బాధిత కుటుంబాలకు విరాళాలు సేకరిణ చేయడం జరిగిందన్నారు. ఆనంతరం విరాళాలు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు వాకిటి వెంకటయ్య,ఆంజనేయులు బ్యాగరి నర్సింలు, పుంజనూరు బాలు, ఎస్ఎఫ్ఐ నాయకులు నయం, కే నర్సింహులు పాల్గొన్నారు.

## మండల విస్తృతస్థాయి బిజెపి కార్యకర్తల సమావేశం



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశం ఇట్టి కార్యకములో ముందుగా పార్లమెంట్ ఎన్నికలలలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపపారు. ఈ కార్యక్రమం జి నారాయణ అధ్యక్షతన జరిగింది. రాబోవు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని, అలాగే కాంగ్రెస్ అమలు చేస్తాం అన్న 6గ్యారంటీలని వెంటనే అమలు చేయాలని, ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తెలియచేస్తూ, రైతుబంధు, అలగే రైతు రుణ మాఫీ వెంటనే చేయాలని డిమాండ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య, రాష్ట ఓబీసీ అధికార ప్రతినిధి ఎస్.రవికుమార్,రాష్ట కౌన్సిల్ మెంబెర్ కనకరాజు, అసెంబ్లి ఇంచార్జి కర్నే స్వామి ,జిల్లా ఉప అధ్యకులు సోము శేఖర్ గౌడ్ ,ఆర్. విద్యాసాగర్, జిల్లా ఓబీసీ జనరల్ కార్యదర్శి మల్లేష్, మాజీ ఎంపీపీ శ్యామలమ్మ, మాజీ అధ్యకుడు జయానంద్ రెడ్డి, మాజీ సర్పంచులు, సీనియర్ నాయకులు, బూత్ కమిటీ అధ్యకులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథ్యాపకులను ఆగస్టు నుండి కంటిన్యూయేషన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడు ఇంటర్ బోర్డు కమీషనర్ శృతి ఓఝా కు వినతిపత్రం అందజేశారు. ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000 జీతం అందించి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు, జీతాలు సక్రమంగా రాకపోయినా నిజాయితీగా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు, వినతి ఇచ్చిన వారిలో భీమేష్, శ్రీను, తదితర అధ్యాపకులు ఉన్నారు.

## బత్తుల విజయ్ కి ఘన సన్మానం



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షల్లో ప్రతిభ కనబరిచి వీపనగండ్ల కు చెందిన బత్తుల విజయకుమార్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖలో ఏఈఈ ఉద్యోగం సాధించాడు. కాంగ్రెస్ నాయకుడు బత్తులయాదయ్య సరోజ దంపతులు వ్యవసాయం చేస్తూనే కుమారుడు విజయ్ ని మంచిగా చదివించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేయకుండ చదువుల్లో రణించి ప్రభుత్వ కొలువు సాధించడం పట్ల పార్టీలకు అతీతంగా విజయ్ ని. అతని తల్లిదండ్రులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి ఉద్యోగ భాద్యతలను సక్రమంగా నిర్వర్తించి మంచి పేరుప్రతిష్టలు తెచ్చుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. యాదవసంఘము నాయకులు ప్రత్యేకంగా సన్మానించారు.

# చికెన్ వ్యర్థానికి పెరిగిన డిమాండ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** చికెన్ వ్యర్థాల ధరలకు రెక్కలు వచ్చి వనపర్తి మున్సిపాలిటీకి 29 లక్షల 30వేల రూపాయల ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. వనపర్తి జిల్లాలో చికెన్ వ్యర్థానికి డిమాండ్ పెరిగి నిలిచిపోయిన చికెన్ వ్యర్థాల టెండర్ ప్రక్రియలో భారీగా పోటీ చేసి 29 లక్షల 30 వేల రూపాయల కు సొంతం చేసుకున్నారు. గత నెలలో వనపర్తి మున్సిపాలిటీలో తై బజార్, జంతువదశాలతో పాటు చికెన్ వ్యర్థాలను సేకరించేందుకు టెండర్లను పిలిచారు. ఈ టెండర్ల ప్రక్రియలో భాగంగా గత నెలలోనే అనుకున్న తేదీ ప్రకారం ఓపెన్ ఆక్షన్ కి పిలుపునిచ్చారు. అప్పుడు చేపట్టిన చికెన్ వ్యర్థాల టెండర్ ప్రక్రియలో టెండర్ లో పాల్గొన్న అభ్యర్థుల మధ్య ఒప్పందం కుదుర్చుకుని అనుకున్నంత ధర రాలేదనే భావనతో మునిసిపల్ అధికారులు అట్టి చికెన్ వ్యర్థాల టెండర్ ప్రక్రియను కొన్ని రోజులపాటు పొడిగించారు. అనంతరం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు మరోసారి చికెన్ వ్యర్థాల కు ఓపెన్ ఆక్షన్ నిర్వహించారు. గతంలో చికెన్ వ్యర్థాల విలువ పై ప్రజలకు అవగాహన లేక చికెన్ వ్యర్థాలను కొనేందుకు ఎటువంటి టెండర్లు వేయలేదు. గత సంవత్సరం వనపర్తి మున్సిపాలిటీ కి కేవలం 3 లక్షల రూపాయలను చెల్లించి సంవత్సర కాలం పాటు చికెన్ వ్యర్థాలను సేకరించేందుకు అంగీకారం చేసుకుని కొనసాగించారు. చికెన్ వ్యర్థ సేకరణకు 12 నెలలు గడువు ఉండగా ప్రస్తుతం ఆ సమయాన్ని ఎనిమిది నెలలకు కుధిస్తున్నట్లు తెలియజేస్తూ టెండర్లు ప్రారంభించారు.అప్పటికే చికెన్ వ్యర్థాలకు బయట మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పలువురు అభ్యర్థులు తెలుసుకొని ఎలాగైనా చికెన్ వ్యర్థాల టెండర్లు సొంతం చేసుకోవాలని అనుకున్నారు . దాంతో సోమవారం నిర్వహించిన చికెన్ వ్యర్థాల టెండర్ ప్రక్రియలో పలువురు అభ్యర్థులు పోటీపడి 29 లక్షల 30 వేల రూపాయలకు సిలిమర్తి ఆంజనేయులు సొంతం చేసుకున్నారు. అనంతరం టెండర్ దక్కించుకున్న అభ్యర్థి వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ప్రతి చికెన్ షాప్ నుండి వచ్చే చికెన్ వ్యర్థాలను తనకే ఇచ్చే విధంగా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఆ నిబంధనలను పాటించకుండా అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు.

***– గత నెల రోజులుగా సేకరించిన చికెన్ వ్యర్థాల విలువ ఎంత?***

గతంలో చికెన్ వ్యర్థాల సేకరణకు చేసుకున్న ఒప్పందం జూన్ మొదటి వారానికే ముగిసింది. అప్పటి నుండి సోమవారం టెండర్ ముగిసే నాటి వరకు మునిసిపల్ అధికారుల కనుసన్నలలో చికెన్ వ్యర్థాల సేకరణ చేశారని పలువురు ఆరోపణలు చేశారు. ప్రస్తుతం చికెన్ వ్యర్థాలకు పలికిన విలువతో పోలిస్తే ప్రతి నెల మున్సిపాలిటీకి దాదాపు నాలుగు లక్షల రూపాయల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు. దాంతో జూన్ నెలలో చికెన్ వ్యర్థాల సేకరణతో మునిసిపాలికి వచ్చిన ఆదాయం ఎవరి ఆధీనంలో ఉందో అని పలువురు అనుమానం వ్యక్తం చేశారు.

## పరిసరాలు పరిశుభ్రత తోనే ఆరోగ్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మొక్కలు నాటండి పర్యావరణాన్ని పచ్చదనం చేయండని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం, పచ్చదనం ర్యాలీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీను నాయక్, తహసిల్దార్ ఇబ్రహీం, కమిషనర్ అశ్రీత్ కుమార్, సీఐ నాగార్జున, ఎస్ఐ వీరబాబు, పుర చైర్మన్ ఎడ్మ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, నాయకులు ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాస్, రవీందర్, బాలు నాయక్, సైదుల్ గౌడ్, భోజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జిల్లెల్ల రాములు, ఆశాదీప్ రెడ్డి, రామ్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, హనుమ నాయక్, చంద్రకాంత్ రెడ్డి, వర్కాల భాస్కర్ రెడ్డి, లింగారెడ్డి, సంతు యాదవ్, జమ్ముల శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, పడకంటి వెంకటేష్, పులిజాల చంద్రకాంత్, రమకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసూన, సదానంద గౌడ్, శ్రీను నాయక్, విద్యార్థులు, మహిళా గ్రూపు సభ్యులు, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బి, ఆనంద్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సబ్ రిజిస్టర్ల సాధారణ బదిలీల్లో భాగంగా కల్వకుర్తిలో సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించిన టి, సింధుజ యాదవ్ హైదరాబాదులోని ఐజి కార్యాలయంలో సూపరిండెంట్ గా బదిలీపై వెళ్లారు. హైదరాబాదులోని అజాంపూరలో సబ్ రిజిస్టర్ గా బాధ్యత నిర్వర్తిస్తున్న బి.ఆనంద్ సోమవారం కల్వకుర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్యాలయానికి విచ్చేసిన సబ్ రిజి స్టార్ ను కార్యాలయ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు, అనంతరం దస్తావేజు లేఖర్లు నూతన సబ్ రిజిస్టార్ ను కలిసి పుష్పగుచ్ఛనందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టార్ ఆనంద్ మాట్లాడుతూ కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది, దస్తావేజులేఖరులు అందరూ కుటుంబ సభ్యులుగా కలిసి పని చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రయవిక్రయదారులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా సమయపాలన పాటిస్తూ సకాలంలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, విజయలక్ష్మి, అటెండర్ రవికాంత్, సిబ్బంది తుమ్మ స్వప్న, అజ్జు, సిరియాల్ శివ, దస్తావేజులేఖర్లు తదితరులు ఉన్నారు.

# సంక్షేమ హాస్టళ్లు సకల సమస్యల నిలయాలు

### - కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ గంధం , జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** సంక్షేమ హాస్టళ్లు సకల సమస్యల నిలయాలుగా మారాయని , సమస్యలను వెంటనే పరిష్కరించాలని , పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ గంధం , జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ గంధం , జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు మాట్లాడుతూ గత వారం రోజుల నుంచి వనపర్తి జిల్లాలో ఉన్న 14 మండలాల్లో గల సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు హాస్టల్ స్థితిగతులు అధికారుల పర్యవేక్షణ అనేక అంశాలపై సర్వే కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు . ఏ హాస్టల్ కి వెళ్లి చూసినా అనేక సమస్యలతో హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న విద్యార్థులకు ఈ సంవత్సరం ప్లేట్లు, గ్లాసులు ,దుప్పట్లు, బెడ్లు ఇవ్వలేదని విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగుదొడ్లు , టాయిలెట్స్ లేవని ఆడుకోవడానికి ఆట వస్తువులు, క్రీడా మైదానాలు, సొంత భవనాలు లేవని అన్నారు. ఉన్న హాస్టల్లో వర్షాకాలం వస్తే గుంతలు పడి నీళ్లు మల్లుతున్నాయని , దీనివల్ల దోమలు అపరిశుభ్రత ఏర్పడి పిల్లల అనారోగ్యాలకు కారణమవుతుందని జిల్లా అధికారుల పర్యవేక్షణ కోరవడిందని వారు పేర్కొన్నారు. రెండు నెలల నుంచి పిల్లలకి ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు, మెస్ ఛార్జీలు ఇవ్వలేదని, రోజువారీగా పిల్లలకు అవసరమయ్యే వస్తువులు కొనలేక ప్రభుత్వ సహకారం అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ రంగానికి బడ్జెట్ పెంచి సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులందరికీ మెస్ ఛార్జీలు పెంచి ఇవ్వాలని ,పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని, నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని ,వర్కర్లుగా పనిచేస్తున్న వారికి పెండింగ్ జీతాలు ఇచ్చి రెగ్యులర్గా వారి జీత భత్యాలు ఇవ్వాలని జిల్లా అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు 15 రోజులకు ఒకసారి హెల్త్ చెకప్ లు చేయడానికి డాక్టర్లను నియమించాలని కోరారు. అనంతరం వివిధ రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధర్నాలో పాల్గొన్న విద్యార్థులందరికీ కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు గంధం గట్టన్న, బీసన్న, శరత్, రాజేష్, డి చంద్రశేఖర్, హాస్టల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
6 ఆగస్టు 2024

# ఘనంగా స్వచ్ఛతనం పచ్చదనం
## - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం ,- పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై జిల్లాలో ని ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీల్లో పరిశుభ్రత, మొక్కలు ఆటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి పిలుపునిచ్చారు. ఆగష్టు 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మొక్కలు నాటి శ్రమదానం చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, మహిళా సమాఖ్య సభ్యులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ గ్రామ పంచాయతీ లో తెలంగాణ ప్రభుత్వ అదేశాలు మేరకు అమ్రాబాద్ గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ ధనం - పచ్చ ధనం ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది, ఇట్టి సభలో పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ గూర్చి రోజు వారి కార్యక్రమం గూర్చి తెలియపర్చి తదనంతరం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది, ఇట్టి కార్యక్రమము లో పంచాయితి కార్యదర్శి పీ. మల్లేష్, మండల స్పెషల్ ఆఫీసర్ స్వామి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ ఆశ వర్క్స్ , ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం : మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో డొక్కా లాలమ్మ, నాప సత్యమ్మలు మృతి చెందారు. వారి మృతి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుల కుటుంబాలను పరామర్శించి మృతురాలి డొక్కా లాలమ్మ కూతురు రామచంద్రమ్మ కు మూడు వేల రూపాయలు, నాప సత్యమ్మ కుమారుడు నాప దశరథం కు 3వేల రూపాయలు అందజేశారు. మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ చైర్మెన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాం సుందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు సత్యనారాయణ గౌడ్, కో ఆప్షన్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్, రవి, శ్రీహరి, బాల్ రాజ్, బాల్ జంగయ్య, జంగయ్య, కోటయ్య, రమేష్ , సుల్తాన్, బీరయ్య, మల్లయ్య శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# కేరళ వరద బాధితులకు విరాళ సేకరణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేరళ రాష్ట్రంలోని వయనాడు ప్రాంతంలో కొండ చర్యలు విరిగిపడి వరద బీభత్సానికి 367 మంది చనిపోవడం జరిగినది. వరద బాధితుల సహాయార్థం సోమవారం కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి విరాళం సేకరించడం జరిగింది. సేకరించిన విరాళాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ ద్వారా కేరళకు పంపించనున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులిజాల పరశురాములు, చిలుక బాల్ రెడ్డి, సిపిఎం నాయకులు జగన్, మల్లేష్ జేఏసీ చైర్మన్ కానుగుల జంగయ్య, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



**పాలమూరు మేజర్ న్యూస్:** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో భాగంగా జిల్లా ఎడిషన్ కలెక్టర్ మోహన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలల తరబడి పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు తక్షణ వారి అకౌంట్లో వేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలు అమలుపరిచి పర్మినెంట్ చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై ఈనెల 8న ఈనెల టోకెన్ సమ్మెను చేస్తున్నట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించినమాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన. మాజీ వార్డు సభ్యులు ప్రసాద్. తల్లి. జంగిలి ముగ్గులమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గురుక జైపాల్ యాదవ్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వ్యక్తిగతంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి. జంగిలి యాదగిరి. పోలే అశోక్. జంగిలి ఆనంద్. జంగిలి ప్రవీణ్. జంగిలి యాదగిరి. రవికుమార్. శేఖర్. శ్రీను ముదిరాజ్ ఉన్నారు.

# కోయిలకొండలో స్వీట్ హౌస్ ప్రారంభం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిల్ కొండలో ఉన్న వివేకానందా చౌరస్తాలో పోలీస్ స్టేషన్ కు వెళ్లే మార్గంలో సోమవారం నూతనంగా స్వీట్ హౌస్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సీట్ హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ కృష్ణయ్య హాజరై ప్రారంభించారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలు జరుపుకునే పలు శుభకార్యాలకు అందుబాటులో స్వీట్ హౌస్ ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు కేశవులు, నర్సింలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ లో అన్ని రకాల స్వీట్స్ అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, నల్లవల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, గ్రామ పెద్దలు ఆంజనేయులు, కృష్ణారెడ్డి, నీలారెడ్డి, బుచ్చారెడ్డి ,వెంకటయ్య ,వెంకటనారాయణ, రాజు శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళను హింసించిన పోలీసులను డిస్మిస్ చేయాలి కెవిపిఎస్



**పాలమూరు మేజర్ న్యూస్ :** బంగారు దొంగతనం పేరుతో షాద్నగర్ పట్టణానికి చెందిన దళిత మహిళ పై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయా లని, సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కెవిపిఎస్, సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు సోమవారం నిర్వహించిన ధర్నాలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మల్లెల మాణిక్యం రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కురుమయ్య, సిఐటి యూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ మాట్లాడుతూ దళిత మహిళ సునీత ఇంటి పక్కన నాగేంద్ర అనే వ్యక్తి ఇంట్లో బంగారు దొంగిలించిందనే నెపంతో పురుష పోలీసులు దళిత సునీతని పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లి అమానుషంగా చీర విప్పి నిక్కర్ తొడిగి, కర్రలతో కొట్టడం అత్యంత దారుణం అన్నారు అన్నారు. బాధిత దళిత మహిళలకు మెరుగైన వైద్యం అందించాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని,బాధిత కుటుంబానికి తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు నల్లవెల్లి కురుమూర్తి కడియాల మోహన్, భరత్, , మనోహర్, ప్రసాద్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లగ్ మార్చ్: డిఎస్పీ ఎన్ లింగయ్య

**కోస్గి మేజర్‌న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని డీఎస్పీ లింగయ్య తెలిపారు. జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం కోస్గి టౌన్‌లో సమస్యాత్మక గ్రామాలైన సర్జఖాన్ పేట్, గుండుమల్ గ్రామాలలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో, కోస్గి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. నారాయణ పేట్ డీఎస్పీ లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, కోస్గి సిఐ దాస్రు నాయక్, ఎస్సై బాల వెంకటరమణ, ఆర్ఏఎఫ్ ఇన్స్పెక్టర్లు రవీంద్రా రోషన్, రాజు, కోస్గి పోలీసులు, అర్ ఏ ఎఫ్ ఫోర్స్ తది తరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మక్తల్ మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో లయన్ నాగరాజు సహకారంతో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు డీవీ చారి తెలిపారు. లయన్ నాగరాజు కుమారుడు యశ్వంత్ జన్మదినం సందర్భంగా పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 300 మందికిపైగా అన్నదానం చేశారు. అధ్యక్షుడు డీవీ చారి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు కోళ్ళ వెంకటేష్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, చంద్రశేఖర్ ,సత్యనారాయణ, సిద్దలింగప్ప, మామిళ్ల పృథ్వీరాజ్, పాపిరెడ్డి, మఠం వాదిరాజ్, శరణప్ప, రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# కాన్‌కుర్తిలో స్వచ్ఛ ధనం పచ్చదనం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ మాజీ ఎంపీటీసీ బసవరాజ్ గ్రామ నాయకులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు జిపి సిబ్బంది హై స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినులు స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం గురించి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించడం జరిగింది.

# తల్లిపాల వారోత్సవాలు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వర్కూర్, నేరడగం ,అమ్మ పల్లి, గ్రామాలలో సోమవారం నాడు తల్లిపాల వారోత్సవా కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ ,ఆశ వర్కర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లెల్లలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈ నెల ఐదవ తేది నుండి తొమ్మిదవ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని జిల్లాల గ్రామంలో మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, గ్రామ అధికారుల భాగ్యస్వామ్యంతో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి తిర్పతయ్య గౌడ్, టీఏ, భారతి, గ్రామ దేవాలయ చైర్మెన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాం సుందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు సత్యనారాయణ గౌడ్ ,కో ఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్, రవి, శ్రీహరి,బాల్ రాజ్ , బాల్ జంగయ్య ,జంగయ్య ,కోటయ్య రమేష్ , సుల్తాన్, బీరయ్య, మల్లయ్య శ్రీశైలం ,వెంకటయ్య ,సత్యల్,రమేష్,బాలస్వామి, పవన్ ,నరసింహ, అఖిల్ ,అబ్బి , ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా స్వచ్ఛదనం పచ్చదనం

**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** సోమవారం అచ్చంపేట పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజ, మున్సిపాలిటీ కమిషనర్, ఆర్‌డిఓ, అధికారులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు గౌరీశంకర్ శివ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆలంపూర్ మేజర్ న్యూస్:** మన మున్సిపాలిటీ స్వచ్ఛతనం పచ్చదనం క్రింద పరిశుభ్రంగా ఉంచుదామని మున్సిపల్ కమిషనర్ సరస్వతి చైర్పర్సన్ మనోరమ లు అన్నారు. సోమవారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని 5వ తేదీ నుండి ఈ నెల 9వ తేదీ వరకు మున్సిపాలిటీలో పలు కార్యక్రమాలను నిర్వహించి మున్సిపాలిటీ లో అనేక కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. ముందుగా పాఠశాల విద్యార్థులు అంగన్వాడీ టీచర్లు వివిధ ప్రభుత్వ ఉద్యోగస్తులకే అల్లంపూర్ మున్సిపాలిటీలోని 10 వార్డులలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పది వార్డుల వార్డు ఆఫీసర్లు ,కౌన్సిలర్లు ,ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు, పరిశుద్ధ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం స్వచ్ఛధనం - పచ్చధనం కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ చైర్ పర్సన్ చిన్న దేవన్న ఆధ్వర్యంలో స్వచ్ఛ ర్యాలీ మరియు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కమిషనర్ లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ అశోక్ టి పి బి ఓ వరప్రసాద్ ,సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న ,జూనియర్ అసిస్టెంట్ విజయ్ , ప్రకాష్ ,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు,సిబ్బంది మహిళా సంఘాల ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి పరిసరాల పరిశుభ్రత అందరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. మండలంలోని గ్రామాలలో ప్రారంభమయ్యాయి ఉదయం నుంచి గ్రామాల ప్రవీదుల గుండా స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలపై ర్యాలీలు, అవగాహన సమావేశాలు, మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత వంటి వాటిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో కృష్ణయ్య పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు ఉపాధి అధికారులు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామాల పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపు మేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కురుమయ్య, గ్రామ సెక్రేట్రి రాజు, కాంగ్రెస్ నాయకులు మండగిరి చిన్న గోవిందు యాదవ్, మాజీ సర్పంచ్ జి ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ ఎం సుజాతరాజశేఖర్ యాదవ్, నాయకులు జి తిరుపతయ్య నాయుడు, జి పరుశరామ్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ శశికళ, ఆశ వర్కర్ భారతి, పీల్డ్ ఆఫీసర్ చిరంజీవి,మండల సమాఖ్య వి ఓ ఎ వినోద, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఆనంద్, మరియు నాగమణి మరియు నాగసానిపల్లె గ్రామ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మదనాపురం (కొత్తకోట), మేజర్‌న్యూస్:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెషిని విశ్వశ్వర్ పేర్కొన్నారు. కొత్తకోట మున్సిపాలిటీలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెషిని విశ్వశ్వర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సభ్యులు,యువకులు,ప్రజలు,ప్రజా ప్రతినిధులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కోస్గి మేజర్ న్యూస్:** పచ్చదనం, స్వచ్ఛత, కార్యక్రమాల పట్ల ప్రజలు అవగాహన కల్పించేందుకు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కొడిగంటి అన్నపూర్ణ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి శివాజీ చౌరస్తా వరకు పచ్చదనం పెంపుపై నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు భాను నాయక్, మాస్టర్ శ్రీనివాస్, ఇద్రిస్, బెజ్జు రాములు, నాగులపల్లి శ్రీనివాస్, బాలరాజ్, హరికుమార్, తుడుం శ్రీనివాస్, బాలరాజ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరం చెట్లు నాటుదామని దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్ కోరారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండల పరిధిలోని దేవుని గుట్ట తండాలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక అధికారులు, ఉద్యోగులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పలుచోట్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఉదయ్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రోజా రాణి, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, ఆశ వర్కర్ కవిత, స్థానిక నాయకులు రవి, శ్రీను, తార్య, రవి, బాబు, రమేష్, చందర్,


















బుచ్చ తదితరులు పాల్గొన్నారు.

**మాగనూరుమేజర్ న్యూస్:** పచ్చదనం, స్వచ్ఛత, కార్యక్రమాల పట్ల ప్రజలు అవగాహన కల్పించేందుకు బైరంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాములు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఎంపీ డబ్ల్యూ వర్కర్స్, ప్రజా ప్రతినిధులు అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంపన్న, ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ నవీన్, బసవరాజ్, నాగప్ప, భీమేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు, అంగన్వాడి టీచర్ కృష్ణవేణి, హనుమంతు ,నరసింహులు, శంకరప్ప, లక్ష్మప్ప, ఎల్లప్ప, అంజప్ప, సంజప్ప,తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో తొలి రోజు గ్రామపంచాయతీ నుండి పాఠశాల వరకు అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ తీశారు. స్కూల్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై వ్యాసరచన పోటీ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివకుమార్, ఏపీవో గట్టయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, సింగిల్ విండో చైర్మన్ వాసుదేవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య నాయుడు, ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, తిమ్మప్ప, శ్రవణ్, అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మరాజు అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, సంగీత, చెన్నమ్మ, భారతి, ఆశా కార్యకర్తలు శివలీల, సుగుణ, మంజుల, వివోఏ రజిత, డీలర్ నరేష్ భార్య యాదమ్మ, పారిశుధ్య కార్మికులు మద్దిలేటి, కురుమయ్య,కురుమూర్తి, గోవిందమ్మ, మన్నెమ్మ, వాటర్ మ్యాన్ ఎల్లయ్య, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** గ్రామ గ్రామాన ఉన్న ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు యువత సమక్షంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నాన్య నాయక్ యంపీడీఓ జయరాం నాయక్ ఎస్సై విక్రమ్ మెడికల్ ఆఫీసర్ నరేష్ చంద్ర ఎంపీఓ భద్రు నాయక్ హెల్త్ అసిస్టెంట్ శరభలింగం వైద్య సిబ్బంది కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మాదవి ఉపాద్యాయురాలు ఆశా కార్యకర్తలు పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నర్సింహులు గోపాల్ గౌడ్ గాండ్ల శేఖరయ్య పుట్టి ఆంజనేయులు కొల్లి నర్సింహులు సుధాకర్ చారి బంగ్లా రవి బంక వెంకటయ్య చిర్ప సత్య నారాయణ పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్ నీలకంఠ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మెజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం పై అవగాహన సదస్సు ప్రత్యేక అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు మహిళా సంఘాల సభ్యులు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్. ఏపిఎం రాందాస్. మాజీ ఎంపిటిసి మహమ్మద్ గౌస్. నాయకులు తిరుపతయ్య. రాజేశ్వర్. గ్రామపంచాయతీ కార్యదర్శి సాయన్న ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్స్ మహిళా సంఘం సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మహమ్మదాబాద్ మెజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని గాదిర్యాల్ గ్రామంలో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం పై అవగాహన సదస్సు ప్రత్యేక అధికారి ఎం ఏ ముతిమ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హాజీ. ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి. మహిళా సంఘాల సభ్యులు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ . పంచాయతీ కార్యదర్శి. ఫీల్డ్ అసిస్టెంట్. అంగన్వాడి టీచర్స్ మహిళా సంఘం సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నంబావి మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దమారూరు గ్రామంలో ఉన్నత పాఠశాల యందు బడి పిల్లలతో మరియు గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించి ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేయడం జరిగినది మరియు పాఠశాల యందు శ్రమదానం పాటించి పిచ్చి మొక్కలను తీసియడం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను యెరవేయడం వంటి కార్యక్రమాలను చేయడం జరిగినది. ఎంపిడిఓ రమణారావు మాట్లాడుతూ ఈనెల 5 నుం చి 9 వరకు నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపీడీవో రమణారావు, మండల ప్రత్యేక అధికారి రఘునాథరెడ్డి, మండల పంచాయతీ అధికారి పల్లె దవాఖాన డాక్టర్ , స్థానిక పంచాయతీ కార్యదర్శి, స్థానిక అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగినది.

**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో స్థానిక అధికారులతో పచ్చదనం స్వచ్ఛతపై పుర వీధిలో గుండా అవగాహన ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుడేబల్లూల్‌లో ఎంపీడీవో, తహశీల్దార్,గ్రామ స్థాయి అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం, పలు శాఖల అధికారులతో 5 రోజుల పాటు చేపట్టబోయే పచ్చదనం పై సమీక్షించి విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ చేపట్టి, ,ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై వాటిని సంరక్షించాలని ఎంపీడీవో , తహశీల్దార్ పేర్కొన్నారు. ఆనంతరం ముడుమాల్ లో పుష్కరఘాట్ వద్ద వరద ఉధృతి ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, తహశీల్దార్ దయాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘు, ఆనంద్, చక్రపాణి, కృష్ణ, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం,వివోఎ, సిసిఎస్, పలు శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వివిధ అంశములపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కుక్కల బెడద, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై జరిగే దుష్పరిణామాలపై, తడి చెత్త, పొడి చెత్త వేరుచేయడం, మొక్కలు నాటుట, సీజనల్ వ్యాధులపై అన్నీ వార్డులలో పాఠశాలల్లో అవగాహన,ర్యాలీలు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ డి.వై.యస్.ఓ వెంకటేష్ శెట్టి, సంభందిత వార్డు ఆఫీసర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, మెప్మా ఆర్.పి లు, అంగన్వాడీ టీచర్లు, ఏ.యన్.యం లు, ఆశ వర్కర్లు, సంభందిత వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చారకొండ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రత్యేక అధికారి ఇసాక్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శివకుమార్ పిఏసిఎస్ చైర్మన్ జిల్లా గురువేగౌడ్ షేక్ మదర్ పంచాయతీ కార్యదర్శి గణేష్ అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబికింది బాలరాం గౌడ్ మాజీ ఎంపీటీసీ గారా లక్ష్మణ్ మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్ ,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, కాంగ్రెస్ నాయకులు గుండె శివ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షుడు సత్తార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య గౌడ్ ,మండల రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి పరంజ్యోతి ,జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మండల మహిళా సంఘ సభ్యులు ,ఎఫ్ఏలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హోటల్‌లో కుళ్లిన పదార్థాలు : రూ. 2 వేలు జరిమానా





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణం కమాన్‌లోని ఉమ్యాజీ హోటల్ లో కుళ్ళిన, వాసన పట్టిన సమోసా, పకోడి, కార బూందీ కుళ్లి దుర్వాసన వెదజల్లు తుందని ఫిర్యాదు రావడంతో మున్సిపల్ అధికారులు సోమవారం ఆ హోటల్ పై దాడి చేశారు . ఈ సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి సమోసా, పకోడి తదితర పదార్థాలను పరిశీలించారు. సమోసాలు కుళ్లి , నల్లగా అయినట్లు, ఇతర ఆహార పదార్థాలు కూడా అలాగే ఉండడం వల్ల మొదటి సారిగా రూ. 2 వేల జరిమానా వేసినట్లు హెల్త్ ఆఫీసర్ శివ కుమార్ తెలిపారు. కుళ్లిన పదార్థాలను పడేశారు. ఇక ముందు ఇలా నాణ్యత లేకుండా ఎలాంటి పదార్థాలు విక్రయించ వద్దు అని హోటల్ యజమాని ని హెచ్చరించారు.

## యువకునికి ఆటో ఇప్పించి ఉపాధి కల్పన : ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిలబెట్టుకున్నారు. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గత కొన్ని నెలల క్రితం కుమ్మరి చంద్రయ్య అనే రైతు అప్పుల బాధ తో ఆత్మహత్య చేసుకున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతు కుమ్మరి చంద్రయ్య కుటుంబాన్ని రాహుల్ గాంధీ పరామర్శించారు. రాహుల్ గాంధీ సూచన మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మృతుని కుటుంబానికి ఉపాధి కల్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు కుమ్మరి చంద్రయ్య భార్య తిరుపతమ్మ, కొడుకు నితిన్‌లకు మూడు లక్షల 50 వేల రూపాయలతో తన సొంత డబ్బులతో నూతన ఆటోని ఇప్పించి ఉపాధి కల్పించారు. ఆటో నడుపుకొని కుటుంబాన్ని పోషించాలని నితిన్ కి సూచించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, ఆశాదీప్ రెడ్డి, గోరటి శ్రీను, గ్రామ నాయకులు రవిగౌడ్, బాల్ జంగయ్య, మహేందర్, ముక్త్యాల బాల్ జంగయ్య ఉన్నారు.

## 9వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన లకు హాజరైన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సోమవారం 9వ వార్డులో పర్యటించారు. స్థానిక కౌన్సిలర్ చైతన్య చౌహన్ తో కలిసి శంకరయ్య పల్లి లో ఊరంతా తిరిగి రోడ్లను పరిశీలించారు. త్వరలోనే మున్సిపల్ బడ్జెట్లో ఆ రోడ్లను కూడా పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ ఎస్టీ సెల్ స్టేట్ కన్వీనర్ గోపాల్ నాయక్, కిషన్, తండావాసులు, నాయకులు, కార్యకర్తలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# టెండర్లు అయ్యాకే టెంకాయ కొడుతున్న..

### - జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి - 2కోట్ల 42 లక్షలతో రోడ్డు పనుల ప్రారంభం





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** టెండర్లు పూర్తయిన పనులకు మాత్రమే టెంకాయలు కొడుతున్నానని, గత ఎమ్మెల్యేల మాదిరిగా కాదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల మండలంలోని శంకరాయపల్లి తాండా నుండి మాటుబండ తాండా వరకు 1కోటీ 74లక్షలతో, బండమీదిపల్లి నుండి శంకరాయపల్లితాండా వరకు 68 లక్షలతో నూతనంగా వేస్తున్న బీటీ రోడ్లకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన జడ్చర్ల నియోజకవర్గంలోని వివిద గ్రామాలలో దాదాపుగా 13 రోడ్లను 31 కిలోమీటర్లుగా 21.6 కోట్లతో సాంక్షన్ చేయించి శంకుస్థాపన చేశామన్నారు. ఇప్పటికే జడ్చర్ల నియోజకవర్గంలో 8(32%ఎజ%)సబ్ స్టేషన్లను సాంక్షన్ చేయించామని తెలిపారు. తొందర్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో నిరుపేదలందరికీ 3500 ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఇండ్ల పంపిణీలో ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇండ్లను పంపిణీ చేయాలని అన్నారు. అంతకు ముందు ఆయన జడ్చర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో కలిసి స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని మొక్కలు నాటి ప్రారంభించారు. లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగల్ గడ్డ వద్ద మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్య చౌహన్, విజయకుమార్, కుమ్మరి రాజు, సుంకసారి రమేష్, సీనియర్ నాయకులు బాద్మి శివకుమార్, బూర్ల వెంకటయ్య, మీనాజుద్దీన్, జనార్దన్ రెడ్డి,బుక్క వెంకటేశం, నిత్యానందం, ఎర్ర ఆనంద్, కొంగళి జంగయ్య, బాధిమి రవిశంకర్, పెద్ది బాలకృష్ణ, ఖాజా, భాస్కర్ రెడ్డి, తిరుమలరెడ్డి, బాల్ రెడ్డి, గాంగ్య నాయక్, తిరుపతి, గోపాల్ నాయక్, రాంప్రసాద్, బెన్ని, ప్రీతం, సుగుణమ్మ, జానకమ్మ, స్వప్న, శివ, ఎంఈఓ మంజులాదేవి, ఫారెస్ట్, మండల పరిషత్, ఈజీఎస్, ఐకెపి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడదామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానిక నాయకులతో కలిసిమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటడం వలన అవి మనకు ప్రాణవాయువును అందిస్తాయన్నారు. గ్రామపంచాయతీలు పాఠశాలలు ప్రభుత్వ భవనాల ఆవరణలతో పాటు రోడ్లకు ఇరువైపులా ఇంటి పరిసరాలలో మొక్కలను నాటాలన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ ఈజీఎస్ శాఖల తో పాటు సంబంధిత శాఖల అధికారులు ప్రజల సహకారంతో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డిహెచ్ఓ చక్రపాణి డిపిఓ కృష్ణ ఏపీవో శివ శంకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి కిషన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ఎనుముల కృష్ణారెడ్డి రాజశేఖర్ రెడ్డి రమేష్ గౌడు క్యామ మల్లయ్య భాస్కర్ రెడ్డి గోపాల్ రెడ్డి కృష్ణ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్ చెరువును పూర్తి స్థాయిలో నింపేందుకు చర్యలు : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మఖ్తల్ మేజర్ న్యూస్ :** పెద్ద చెరువును పూర్తి స్థాయిలో నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించారు. నారాయణపేట రోడ్ లోని భీమా కాలువ వద్ద మఖ్తల్ పెద్ద చెరువుకు వరద నీళ్ళు వెళ్లే పాటు కాలువను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా మఖ్తల్ పెద్ద చెరువును పూర్తి స్థాయిలో నింపేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మోటార్ల సాయంతో నీటిని చెరువులోకి ఎత్తిపోయాలని సూచించారు. ప్రస్తుతం క్రిష్ణా నదికి పెద్ద ఎత్తున వరద వస్తోందని, ఈ సమయంలో సాధ్యమైనంత ఎక్కువగా నీటిని ఎత్తిపోసుకుని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను నింపుకుని, సాగు నీరు పుష్కలంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మఖ్తల్ పెద్ద చెరువులో ఎల్లప్పుడూ నీళ్ళు ఉండేలా చర్యలు చేపట్టి, రాబోయే రోజుల్లో పర్యాటక పరంగానూ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు నివాసంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కట్టా సురేష్ గుప్తా,రాయికోడ్ ఆనంద్, చెన్నయ్య సాగర్, నాగరాజ్, చందాపూర్ వెంకట్రాములు, రంజిత్ రెడ్డి, గుంతలి రవి, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్‌లు దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులకు రిమాండ్ : డీఎస్పీ ఎన్ లింగయ్య



**కోస్గి మేజర్ న్యూస్:** జల్సాలకు అలవాటు పడి రద్దీ ఉండే ప్రదేశాలను అదునుగా చూసుకొని సెల్ ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సోమవారం నాడు రిమాండ్ కు తరలించినట్లు నారాయణ పేట్ డిఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. సోమవారం కోస్గి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోస్గి మండల కేంద్రంలో ఈ నెల 2, 3 వ తేదిలలో కోస్గి బస్టాండ్ లో సెల్ ఫోన్ లు దొంగతనాలకు గురైనవని అనే ఫిర్యాదు పై కేసు నమోదు చేసి కోస్గి బస్టాండ్ లో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకొని విచారించగా కర్నూల్ జిల్లా డోన్ కు చెందిన బేతమ పల్లి ఎల్లప్ప, అదే జిల్లా ఎమ్మిగనూరు కు చెందిన సాతేపాడి అరవింద్ లను కోస్గి పోలీసులు పట్టుకుని స్టేషన్ కు తరించి విచారించడంతో నిందితులు తప్పును ఒప్పుకున్నారు. నిందితులు ఇద్దరు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని గత కొంతకాలంగా రద్దీ గల ప్రదేశాలు జాతర్లు, సంతలలో బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు ఎక్కి దిగే సమయంలో అదుగునగా చూసుకొని ప్రయాణికుల దగ్గర విలువైన సెల్ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతుండేవారని తెలిపారు. నిందితులిద్దరూ పై ఇదివరకు సైబరాబాద్, కేశంపేట్, జడ్చర్ల, మహబూబ్నగర్-1 టౌన్, కరీంనగర్, దుబ్బాక, కొడంగల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు చేయగా అక్కడ వారిపై మొత్తం 08 కేసులు నమోదు చేయడం జరిగింది. నిందితులు ఆదివారం సాయంత్రం కోస్గి బస్టాండ్ లో అనుమానాస్పదంగా ఉండి సెల్ ఫోన్ల దొంగతనానికి పాల్పడుతుండగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఆటో, 10 సెల్ ఫోన్లు వాటి విలువ 2.5 లక్షలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎన్ లింగయ్య పర్యవేక్షణలో కోస్గి సీఐ దస్రు నాయక్, కోస్గి ఎస్సై బాల వెంకటరమణ, కానిస్టేబుల్స్ రాఘవేందర్ రెడ్డి, ఆర్ నరసింహులు చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకోవడం జరిగినందున డీఎస్పీ పోలీసులను అభినందించి త్వరలో ఎస్పీ చేత రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్,
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్,
పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456